బంట్వారం: సల్బత్తాపూర్‌లో వివరాలు సేకరిస్తున్న సిబ్బంది

ధారూరు: రాజాపూర్ గ్రామంలో ..

మర్పల్లిలో సర్వే స్టిక్కర్ అంటిస్తున్న సిబ్బంది

సజావుగా సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభం

తాండూరు రూరల్, నవంబర్ 6: తాండూరు మండలంలోని 33 గ్రామ పంచాయతీల్లో సర్వే ప్రారంభమైంది. 102 మంది ఎన్యూమరేటర్లు, 10 మంది రిజర్వు, 11 మంది సూపర్‌వైజర్లు విధుల్లో ఉన్నట్లు ఎంపీడీవో విశ్వప్రసాద్ తెలిపారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి లాలప్ప, ఉపాధ్యాయులు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

బంట్వారం: బంట్వారం, కోట్‌పల్లి మండలాల్లో సర్వే ప్రారంభ మైనది. ఎన్యూమరేటర్లు ఇంటింటికీ వెళ్లి ఇండ్లను గుర్తించగా, వాటిని సర్వే చేస్తూ వివరాలు సేకరిస్తున్నారు. ఎంపీడీవో రాములు, డానియేల్ పలు గ్రామాల్లో పర్యటించి సర్వే పనులను పర్యవేక్షించారు. ఎప్పటికప్పుడు అవసరమైన సలహాలు, సూచనలు సర్వే నిర్వాహ కులకు అందజేస్తున్నారు. మండల ప్రత్యేకాధికారి కమలాకర్‌రెడ్డి గ్రామాల్లో పర్యటించి సర్వే పనులను పరిశీలించారు.

దోమ: మండల పరిధిలోని దిర్సంపల్లి గ్రామంలో ప్రారంభమైన సర్వేను ఎంపీడీవో మహేశ్‌బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలవ్యాప్తంగా 36 గ్రామ పంచాయతీలకు గాను 94 మంది టీచర్లను ఎన్యూమరేటర్లుగా నియమించినట్లు తెలిపారు. మండలవ్యాప్తంగా 11137 ఇండ్లను సర్వే చేయనున్నట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో ఎంపీవో సోమలింగం, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ధారూరు: మండల పరిధిలోని అంతారం, మోమిన్‌కలాన్, మోమిన్‌కుర్దు, రాజాపూర్ గ్రామాల్లో ఎన్యూమరేటర్లు ఇండ్లను గుర్తించగా, వాటిని సర్వే చేస్తూ వివరాలు సేకరిస్తున్నారు. డిప్యూటీ తహసీల్దార్ విజయేందర్ పలు గ్రామాల్లో పర్యటించి సర్వే పనులను పర్యవేక్షించారు.ఎప్పటికప్పుడు అవసరమైన సలహాలు, సూచనలు సర్వే నిర్వాహకులకు అందజేస్తున్నారు.

పెద్దేముల్: మండల పరిధిలోని మొత్తం 37 గ్రామ పంచాయతీలతోపాటు అనుబంధ గ్రామాల్లో సుమారు 103 మంది ఎన్యూమరేటర్లతోపాటు 10 మంది సూపర్‌వైజర్లతో సర్వే కొనసాగుతున్నది. ఎంపీడీవో జర్నప్ప, ఎంపీవో రతన్ సింగ్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మర్పల్లి: తప్పులు దొర్లకుండా పకడ్బందీగా సర్వే నిర్వహించాలని ఎంపీడీవో రాజమల్లయ్య అన్నారు. మండల కేంద్రంతో పాటు కోట మర్పల్లి గ్రామంలో ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేను ప్రారంభించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజుల పాటు గ్రామాల్లోని కుటుంబాల ఇంటింటికి వెళ్లి ఇంటి నంబర్‌తో స్టిక్కర్లు అతికిస్తారని, 9 నుంచి ప్రతి ఇంటికి అధికారులు వెళ్లి సర్వే నిర్వహిస్తారని, సర్వేకు వచ్చినప్పుడు కుటుంబ సభ్యుల్లో ఎవరైనా ఒకరు ఉండి వారి వివరాలు తెలుపాలన్నారు. కార్యక్రమంలో సూపరిండెంటెంట్ కృష్ణారావు. ఎంపీవో సుశీల్ కుమార్, ఏపీఎం మధుకర్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

కులకచర్ల: మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో సర్వే ప్రారంభమైంది, ఉపాధ్యాయులు ఆయా గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి సర్వే ఫార్మాట్ ప్రకారం వివరాలు సేకరిస్తున్నారు. సర్వే ఫార్మాట్‌లో ఉన్న అంశాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుంటున్నారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

కొడంగల్, నవంబర్ 6: రైతులకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధరతో వరి ధాన్యం కొనుగోలు చేస్తున్నదని, రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ గుర్నాథ్‌రెడ్డి తెలిపారు. బుధవారం పట్టణంలోని మార్కెట్ యార్డ్ ఆవరణలో పీఏసీఎస్ హస్నాబాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడానికి ఇబ్బందులు పడకుండా రైతుల చేరువలోనే ప్రభుత్వం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి అండగా నిలుస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు కటకం శివకుమార్, ఏఎంసీ అధ్యక్షుడు అంబయ్యగౌడ్, తహసీల్దార్ విజయ్‌కుమార్, ఏవో లావణ్య, పీఏసీఎస్ డైరెక్టర్లు ఎల్లమ్మ, కౌన్సిలర్ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

వికారాబాద్, నవంబర్ 6 : రైతులు పత్తి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని వికారాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల తెలిపారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని అయ్యప్ప కాటన్ మిల్లులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్థ సుధాకర్ రెడ్డితో కలిసి ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ చందర్ నాయక్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేశ్ కుమార్, పార్టీ మండల అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, నాయకులు ఎర్రవల్లి జాఫర్, సర్పరాజ్, ఎన్నెపల్లి కృష్ణ, మార్కెట్ కమిటీ సెక్రెటరీ ముక్రమ్, మార్కెట్ సూపర్‌వైజర్ సాయి, మార్కెట్ కమిటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

దోమ, నవంబర్ 6: మండల పరిధిలోని దిర్సంపల్లి, బ్రాహ్మణపల్లి, కిష్టాపూర్, కొండాయపల్లి, అయినాపూర్ గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎంపీడీవో మహేశ్‌బాబు, ఏపీఎం సురేశ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఏ-గ్రేడు వరి ధాన్యానికి రూ.2320, బీ-గ్రేడుకు రూ. 2300 మద్దతు ధరలను ప్రభుత్వం నిర్వహించిందన్నారు. సన్న రకం వరి ధాన్యానికి రూ.500ల బోనస్ సైతం ఇవ్వనున్నట్లు వారు పేర్కొన్నారు. రైతులు పట్టాదారు పాసు పుస్తకం, బ్యాంక్ అకౌంట్ నంబర్, ఏఈవో ఇచ్చిన పంట వేసిన ధ్రువీకరణ పత్రం,ఆధార్ కార్డులను తీసుకొని కొనుగోలు కేంద్రాలకు వచ్చి టోకెన్లు పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఏవో ప్రభాకర్‌రావు, సీసీలు, పంచాయతీ కార్యదర్శులు, వీవోఏలు, గ్రామ సంఘాల అధ్యక్షులు,కమిటీ మెంబర్లు, పెద్దలు, మహిళలు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బావిని కబ్జా చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

ఎంపీడీవో కలింకు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

పరిగి, నవంబర్ 6 : పరిగి మండలం మిట్టకోడూర్ గ్రామంలోని ఎస్సీ కాలనీలోని ప్రభుత్వ తాగునీటి బావిని కబ్జా చేసి మరుగుదొడ్డి నిర్మించిన సీపీఐ మండల నాయకుడు వెంకటేశ్‌పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ఎంపీడీవో కరీం, డిప్యూటీ తహసీల్దార్‌లకు ఫిర్యాదు చేశారు. ఎస్సీ కాలనీలో అనేక సంవత్సరాలుగా కాలనీవాసుల తాగునీటి అవసరాల నిమిత్తం ఉన్న ప్రభుత్వ తాగునీటి బావిని ఆక్రమించి మరుగుదొడ్డి నిర్మించి, ఆ బావినే కబ్జా చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే ఉపాధి హామీ పథకంలో పనులు చెయ్యకుండానే ఆయన, అతడి భార్య పని చేసినట్లు 82 రోజుల కూలీ డబ్బులు సైతం తీసుకున్నారని పేర్కొన్నారు. వెంటనే చర్యలు చేపట్టాలని వారు కోరారు.

దాడి చేసిన ఉపాధ్యాయుడు సస్పెన్షన్

కులకచర్ల, నవంబర్ 6 : కులకచర్ల మండలం బసయ్య అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు చౌడాపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. అంతారం గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు బసయ్య తన అనుచరులతో మరొక కుటుంబంపై దాడికి పాల్పడిన ఘటనలో ఏ1గా ఉన్న అతడిని రిమాండ్‌కు తరలించారు. శాఖాపరమైన చర్యల్లో భాగంగా సస్పెన్షన్ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ అయ్యాయని చౌడాపూర్ ఎంఈవో రాంచందర్ తెలిపారు. జిల్లా విద్యాశాఖ నుంచి సస్పెన్షన్ ఉత్తర్వులు వచ్చినట్లు తెలిపారు.

మధ్యాహ్న భోజన నిర్వహణకు

దరఖాస్తులు ఆహ్వానం

తాండూరు రూరల్, నవంబర్ 6: తాండూరు మండలం, ఐనెల్లి (జినుగుర్తి ఎక్స్) రోడ్డులో గల ఆదర్శ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం నిర్వహణకు ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవాలని కళా శాల ప్రిన్సిపాల్ శ్రీదేవి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 11వ తేదీలోపు పొదుపు సంఘాల మహిళలు దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె తెలిపారు. మిగతా వివరాలకు 8096226651కు ఫోన్ చేయాలని కోరారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

బషీరాబాద్, అక్టోబర్ 6: కాగ్నా నది నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ఓ ట్రాక్టర్‌ను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై నారాయణ బుధవారం తెలిపారు. మండల పరిధిలోని నవాంద్గి గ్రామ శివారులోని కాగ్నా నది నుంచి ట్రాక్టర్‌లో ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో, పోలీసులు ట్రాక్టర్‌ను పట్టుకుని విచారించగా దామర్‌చేడ్ గ్రామానికి చెందిన మోహన్‌దిగా గుర్తించారు. ఇసుకకు సం బంధించిన అనుమతుల పత్రాలను అడు గగా ఎలాంటి పత్రాలు చూపించక పోవడంతో ట్రాక్టర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించి మోహన్‌పై కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై నారాయణ తెలిపారు.

మరమ్మతు పనులకు శ్రీకారం

తాండూరు రూరల్, నవంబర్ 6 : తాండూరు మండలం, కొత్తాపూర్‌లోని శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయానికి బుధవారం మరమ్మతు పనులకు శ్రీకారం చుట్టారు. ఆలయ చైర్మన్ నవీన్‌రెడ్డి దేవాలయం కప్పు పై స్లాబ్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED HELPERS
★ హైదరాబాద్ నందు 5 స్టార్ హోటల్‌లో పని చేయుటకు ''హెల్పర్లు'' కావలెను. 12 గంటల డ్యూటీ, 18,000/- జీతం, రూమ్+ఫుడ్ ఫ్రీ. వయస్సు: 18-30 సం॥లు. No Consultency, Direct Job. Contact: 9885283513.
NT-335863_All
CHANGE OF NAME
★ I, AFREEN KHANAM (Old Name), W/o. Abdul Hameed Khan, R/o. H.No. 2-1-260, Street: Dubba Wada, Mandal: Metpally-505 325, District: Jagtial, Telangana, have Changed My Name as AFREEN NAAZ.
NTK-325733_All
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

బంట్వారం (కోట్‌పల్లి), నవంబర్ 6 : మండల కేంద్రంతో పాటు చుట్టూ ఉన్న పలు గ్రామాల బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సంఘాల అభివృద్ధికి కృషి చేయాలని, ఆయా గ్రామాల, మండల నాయకులు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డిని, నగరంలోని ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. మండల కేంద్రంలో వ్యాపారాలకు అనుగుణంగా ఉన్న నేపథ్యంలో ప్రత్యేక చొరవ చూపి, అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు అంజయ్య, విజ యలక్ష్మి, శివానందం, రియాజ్, బందయ్య తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఎంఈవోకు ఆత్మీయ వీడ్కోలు

దోమ, నవంబర్ 6: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న పేద విద్యార్థుల అభ్యున్నతికి ఎంఈవో హరిశ్చందర్ ప్రత్యేక కృషి చేశారని నూతన ఎంఈవో వెంకట్ అన్నారు. గత రెండు దశాబ్దాలుగా దోమ మండలంలో ఎంఈవోగా బాధ్యతలు నిర్వహించి బదిలీపై హైదరాబాద్ వెళ్లిన ఆయనకు ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పూలే,అంబేద్కర్, సేవాలాల్ మహనీయుల భావజాలాన్ని అనుసరించి విద్యలో తనదైన శైలిలో ప్రత్యేక కార్యాచరణ చేపట్టి విద్యార్థులకు మేలు చేసిన వ్యక్తి హరిశ్చందర్ అని కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి రాములునాయక్, బీఆర్ఎస్ పార్టీ బొంపల్లి మాజీ ఎంపీటీసీ రాములు,లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గోవిందర్‌నాయక్,కార్యదర్శి రవీందర్‌నాయక్, మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, బీవీఎం జిల్లా అధ్యక్షుడు అరుణ్‌నాయక్, ఆయా పాఠశాలల హెచ్ఎంలు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్ లో ముజాహిద్‌పూర్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

కులకచర్ల, నవంబర్ 6 : కులకచర్ల మండలం ముజాహిద్‌పూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి అథ్లెటిక్స్ విభాగంలో ప్రతిభను చూపించారు. పాఠశాలకు చెందిన మనీషా 800 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానం, శృతి 1500మీటర్ల పరుగు పందెంలో 3వ స్థానం సాధించారు. నందిని హైజంపులో రెండవ స్థానం, అంకిత 600మీటర్ల పరుగు పందెంలో తృతీయ స్థానం సాధించారు. పాఠశాల నుంచి విద్యార్థులు అథ్లెటిక్స్‌లో ప్రతిభను కనబర్చడంతో వారిని ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో పీడీ వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయుడు జనార్ధన్‌రెడ్డి, ఉపాధ్యాయులు నరేందర్, వెంకటేశ్, పాండు, ప్రభాకర్, రాందాస్, శ్రీనివాస్, మ్యాజిక్ బస్ రఘు, అరవింద్ పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

మర్పల్లి, నవంబర్ 6 : యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఏహెచ్‌టీయూ హెడ్ కానిస్టేబుల్ అలీమోద్దీన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మానవ అక్రమ రవాణా నిరోధంపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా ఏ విధంగా జరుగుతున్నది, ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. విద్యార్థులు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని, అనుమానిత వ్యక్తులు కనిపిస్తే సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్వర్ణలత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు..

విద్యార్థుల సామర్థ్యం పరిశీలన..

కొడంగల్, నవంబర్ 6: మండలంలోని హుస్సేన్‌పూర్ గ్రామ ప్రాథమిక పాఠశాలను మండల నోడల్ అధికారి నారాయణ బుధవారం సందర్శించి విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి విజ్ఞానాన్ని తెలుసుకున్నారు. పిల్లలు అందరూ ధారాళంగా చదవడం రాయడాన్ని టేబుల్స్, పిల్లల హాజరు, పరిశుభ్రతలు వంటి వాటిని పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పెద్దనందిగామ సీనియర్ ఉపాధ్యాయుడు గోపాల్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు క్రాంతికుమార్, ఉపాధ్యాయురాలు సంధ్య పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు విద్యార్థి ఎంపిక

పెద్దేముల్, నవంబర్ 6 : మండల పరిధిలోని మంబాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి గోవర్ధన్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక అయ్యాడు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల ఒకటిన కీసరలో నిర్వహించిన ఉమ్మడి రంగారెడ్డి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో మంచి ప్రతిభ కనబరిచాడు. ఈ నెల 8, 9వ తేదీల్లో జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో గోవర్ధన్ పాల్గొంటాడని పాఠశాల పీడీ కృష్ణయ్య తెలిపారు. ఈ సందర్భంగా గోవర్ధన్‌ను పాఠశాల హెచ్ఎం కె.శ్రీనివాస్, పీడీ కృష్ణయ్య, ఉపాధ్యాయులు ఆనందం, సుధాకర్, ఆంజనేయులు. శ్రీనివాస్, శేఖర్, సురేఖ, నిర్మల, విజయలక్ష్మి, సంగీత, యాదమ్మ, మమత, నాజియా, ఎం.నిర్మల, పాఠశాల విద్యార్థులు అభినందిస్తూ ఘనంగా సన్మానిం చారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

సమావేశంలో మాట్లాడుతున్న సైబర్ క్రైమ్ డీఎస్పీ ప్రశాంత్

పరిగి, నవంబర్ 6 : సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని వికారాబాద్ సైబర్ క్రైమ్ డీఎస్పీ ప్రశాంత్ సూచించారు. బుధవారం పరిగిలో జరిగిన సైబర్ క్రైమ్‌పై అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడుతూ వృద్ధులు తరచుగా సైబర్ నేరాలకు గురవుతున్నారన్నారు. సీనియర్ సిటిజన్‌లను లక్ష్యంగా చేసుకొన్న సైబర్ నేరగాళ్లు సాంకేతిక మద్దతు ప్రతినిధులుగా వ్యవహరిస్తారని చెప్పారు. కొందరు నేరస్తులు ప్రభుత్వ ఉద్యోగులుగా నటిస్తున్నారని, బాధితులు చెల్లింపులు అందించకుంటే వారిని అరెస్టు చేస్తామని, విచారణ చేస్తామని బెదిరిస్తారన్నారు. సీనియర్ సిటిజన్‌లు సోషల్ మీడియాను ఉపయోగిస్తుంటే, పోస్ట్ చేసే వ్యక్తిగత సమాచారాన్ని పరిమితం చేయాలన్నారు. ధ్రువీకరించబడని వ్యక్తులు, వ్యాపారాలకు ఎప్పుడూ డబ్బు లేదా వ్యక్తిగతంగా గుర్తించదగిన సమాచారాన్ని పంపరాదని సూచించారు. పరిగి ఎస్ఐ సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ధర్మయుద్ధం సభకు వెళ్లిన మండల నాయకులు

ధర్మయుద్ధం సభకు వెళుతున్న నాయకులు

కులకచర్ల, నవంబర్ 6 : తుక్కుగూడలో జరిగే మాదిగల ధర్మ యుద్ధం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మహాసభకు కులకచర్ల ఎమ్మార్పీఎస్ నాయకులు పెద్ద ఎత్తున బయలుదేరి వెళ్లారు. బుధవారం కులకచర్ల నుంచి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పలువురు సభకు బయలుదేరి వెళ్లారు. ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నాగని వెంకట్‌రాములు, మండల అధ్యక్షులు వైరాములు, ప్రధాన కార్యదర్శి కొమ్ము శ్రీనివాస్, అధికార ప్రతినిధి బొంరెడ్డిపల్లి మొగులయ్య, కులకచర్ల పీఏసీఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుప్పలి వెంకటేశ్ ఆధ్వర్యంలో జెండా ఊపీప్రారంభించారు. కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

వికారాబాద్, నవంబర్ 6 : మున్సిపల్ పరిధిలోని 3వ వార్డు ఎన్నెపల్లి, 4వ వార్డు శివారెడ్డిపేట్, 15వ వార్డులోని హనుమాన్ టెంపుల్ దగ్గర అలాగే మారుతి నగర్‌లో 15వ ఆర్థిక సంఘం నిధులతో నిర్మించనున్న యూజీడీ పైప్ లైన్ పనులకు చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల బుధవారం ప్రారంభించారు

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి తాండూర్/కొడంగల్ } 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962